76809 94755 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18

రాజధాని వార్తలు దినపత్రికలో
పనిచేయుటకు సబ్ ఎడిటర్లు, రాష్ట్రవ్యాప్తంగా ఎడ్వటైజ్‌మెంట్
ఎగ్జిక్యూటివ్, రిపోర్టర్‌లు కావలెను
అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన
జీతం ఇవ్వబడును.
76809 94755
rajadhanivartalu1@gmail.com

# రాజధాని వార్తలు

Voice of Voiceless

Dr. DWIBHASHYAM KASI VISHWANATH TEJASW
ఏపీలో ప్రఖ్యాతిగాంచిన చింతలూరు ఆయుర్వేద వైద్యులు
సంతానరాహిత్య సమస్యలకు
సంప్రదించండి
ph : 90329 90138, 93939 90138
email :dr.d.vishwanath@gmail.com
AYYAPPA AYURVEDIC SYNDICATE
Visakhapatnam

అమరావతి సంపుటి : 4 సంచిక 8, పేజీలు 4, వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ ' రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 12 - ఆదివారం 18 నవంబర్, 2018

పేజీలు2లో...

ప్రజాస్వామ్య వాది నెహ్రూ

పేజీలు3లో...

సానుభూతికాదు.. అవకాశాలివ్వండి..

పేజీలు3లో...

జనసేనలో మరో కాంగ్రెస్ మాజీ మంత్రి

పేజీలు4లో...
ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల సమరం

# కొత్తమంత్రులు ఫరూక్, శ్రావణ్


ఎన్.ఎం.డి.ఫరూక్


కిడారి శ్రావణ్ కుమార్

**రాజధాని వార్తలు ప్రత్యేక ప్రతినిధి, అమరావతి :** ముస్లిం మైనారిటీల నుంచి ఎన్.ఎం.డి.ఫరూక్, ఎస్టీ వర్గాల నుంచి కిడారి శ్రావణ్ కుమార్‌లకు మూణ్నాల్ల ముచ్చటగా మంత్రి పదవులు వరించాయి. భాజపాకి చెందిన కామినేని శ్రీనివాస్, పైడికొండల మాణిక్యాలరావు తమ మంత్రి పదవులకు రాజీనామాలు చేయడంతో మంత్రి వర్గంలో రెండు స్థానాలు ఖాళీ అయినందున, రాష్ట్ర మంత్రివర్గంలో ఇంతవరకు ముస్లిం మైనార్టీ, ఎస్టీ వర్గాలకు చోటు లేకపోవడంతో ఆ రెండు స్థానాలను వారితో భర్తీ చేయాలని భావించారు. రాయలసీమకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, శాసనమండలి ఛైర్మన్ ఎన్.ఎం.డి.ఫరూక్, ఇటీవల మావోయిస్టుల చేతిలో హత్యకు గురైన అరకు శాసనసభ్యుడు కిడారి సర్వేశ్వరరావు కుమారుడు కిడారి శ్రావణ్ కుమార్‌లతో భర్తీ చేశారు. శ్రావణ్ వారణాసిలోని ఐఐటీ బీహెచ్‌యూలో ఇంజినీరింగ్ చదివారు. ఆయనకు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వనున్నారు. ఆయన సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ఇప్పటికే ప్రకటించారు. సర్వేశ్వరరావుతో పాటు, మావోయిస్టుల చేతిలో హత్యకు గురైన అరకు మాజీ శాసనసభ్యుడు సివేరి సోమ కుమారుడిని ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియమించనున్నారు. ఫరూక్‌ని మంత్రివర్గంలోకి తీసుకుని శాసనమండలి ఛైర్మన్‌గా అహ్మద్ షరీఫ్‌కి అవకాశం కల్పించే అవకాశం ఉంది. ఆయన సేవల్ని పార్టీ కోసం వినియోగించుకోవాలన్న యోచనలో చంద్రబాబు ఉన్నట్టు సమాచారం. షరీఫ్ ఇప్పటికే శాసనమండలిలో ప్రభుత్వ విప్ పదవిలో ఉన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో తెదేపా ప్రభుత్వం ఏర్పడ్డాక... 2017 ఏప్రిల్ 2న మొదటిసారి మంత్రి వర్గ విస్తరణ చేశారు. ఐదుగుర్ని తొలగించి కొత్తగా 11 మందికి చోటు కల్పించారు. ఇప్పుడు రెండోసారి మంత్రివర్గాన్ని విస్తరించారు.

### 28 ఏళ్ల రాజకీయ ప్రస్థానం..!

ఎన్.ఎం.డి.ఫరూక్ కర్నూలు జిల్లా నంద్యాలలో 1950 మే 15న జన్మించారు. హయ్యర్ సెకండరీ విద్యను అభ్యసించారు. ఆయన భార్య పేరు ఎన్.మహబూబ్ చాంద్. వారికి ఆరుగురు పిల్లలు ఉన్నారు. 1981లో ఆయన నంద్యాల మున్సిపల్ కౌన్సిలర్‌గా, వైస్ ఛైర్మన్‌గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. తెదేపా ఆవిర్భావం తర్వాత ఆ పార్టీలో చేరి... 1985లో నంద్యాల శాసనసభ స్థానం నుంచి పోటీ చేసి గెలిచారు. ఎన్టీఆర్ మంత్రివర్గంలో వక్ఫ్ బోర్డు, చక్కెర పరిశ్రమల శాఖ మంత్రిగా పని చేశారు. 1994లో మరోసారి ఎమ్మెల్యేగా ఎన్నికై శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా పని చేశారు. 1999 ఎన్నికల్లో మరోసారి గెలిచి... చంద్రబాబు మంత్రివర్గంలో పురపాలక, మైనారిటీల సంక్షేమం, వంటి శాఖలను నిర్వహించారు. 2017లో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమితులై, శాసనమండలి ఛైర్మన్‌గా నియమితులయ్యారు.

### ఐఏఎస్ అధికారి కావాలనుకొని..!

విశాఖ జిల్లా పెదబయలు మండలం నడింవాడ గ్రామానికి చెందిన శ్రావణ్ ఆయన తండ్రి కిడారు సర్వేశ్వరరావు మరణంతో మంత్రి అయ్యారు. ఈయన ముందు చాలా సవాళ్లు ఉన్నాయి.

### గిరిజనుల గుబులు ఇకనైనా తీరేనా ?

విద్యావంతుడైన గిరిజన యువకుడు గిరిజన శాఖ మంత్రి కానున్న తరుణంలో ఇకనైనా గిరిజనుల గుబులు తీరేనా అన్నది మిలియన్ డాలర్ ప్రశ్న!.

**1.** ఏ గిరిజన పాఠశాలలో పని చేసే గిరిజన ఉపాధ్యాయుడు అదే ఊరిలో ఉంటేనైనా రానున్న పదేళ్ళల్లో ఒక్క ఐ.ఏ.ఎస్ నో, ఐ.పి.ఎస్ నో చూడగలం.

**2.** పేరుకే ఐ.టి.డి.ఏలు వాటికి సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్‌తో ఒక ఐ.ఏ.ఎస్ ఆఫీసరు, కానీ ఆశించదగిన ప్రగతి ఏ ఒక్క ఐ.టి.డి.ఏ పరిధిలోనూ లేదన్నది వాస్తవం. ఇప్పటికీ కొన్ని గ్రామాలు అంధకారంలోనూ, కనీస వైద్య సౌకర్యాలు లేకుండానూ ఉన్న మాట వాస్తవం.

**3.** ఒక పథకం దయ వలన గిరిజనులు విద్యావంతులు, ఇంజనీర్లు అయ్యారు కానీ ఏ ఒక్కరికీ సరిమైన ఉపాధి ( చదువుకు తగ్గ) దొరకలేదు.

**4.** ఏ.పి.పి.ఎస్.ఎస్.డి.సి. గిరిజనులను అపహాస్యం చేసిన ఓ ప్రభుత్వ పథకం ( ఇండిగ్రేటేడ్ యాక్షన్ ప్లాన్ నిధులతో నిర్మించిన వై.టి.సి లు పేరుకే) ఇప్పటికీ అక్కడ అధికారులను (ఏ.పి.పి.ఎస్.ఎస్.డి.సి తరపున నియమించలేదు మరియు వారికి సరియైన శిక్షణా కార్యక్రమాలు నిర్వహించలేదు).

**5.** కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన చేస్తున్న ఐ.ఏ.పి నిధుల సద్వినియోగం వైపు దృష్టి సారించాలి. ( ఇప్పటి వరకు వచ్చిన నిధుల పై శ్వేత పత్రం విడుదల చేస్తే బాగుంటుంది.)



ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్‌గా అహ్మద్ షరీఫ్

## ముస్లింలకు భారీగా
# పదవుల పందేరం!

**రాజధాని వార్తలు బ్యూరో - అమరావతి :** కొత్త రికార్డులు సృష్టించడానికి తాపత్రయపడే చంద్రబాబు పందేరం ద్వారా మరో రికార్డు నెలకొన్నారు. ఎన్నికైన ముస్లిం ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు అందరూ ఇప్పుడు ఏదో ఒక పదవిని దక్కించుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ముస్లింలకు ఇన్ని పదవులు దక్కక పోవడం గమనార్హం. భా.జ.పా.పొత్తు తో శాసన సభకు ముస్లిం వర్గం నుండి ఎవ్వరూ ఎన్నిక కాలేదు. ఆ లోటు పూడ్చడానికే మొదట షరీఫ్ ఆ తర్వాత ఫరూక్ లకు శాసన మండలిలో స్థానం కల్పించారు. వై.కా.పా నుంచి జలీల్ ఖాన్, కడప నుండి చాంద్ పాషా పార్టీ ఫిరాయింపు తర్వాత శాసన సభలో ముస్లిం ప్రాతినిధ్యం లభించింది. ఫిరాయింపు దారులకు మంత్రివర్గంలో అవకాశం కల్పించడం సమస్యలను సృష్టించవచ్చని జలీల్ పాషాకు వక్ఫ్ బోర్డు, చాంద్ పాషాకు విప్ పదవి కట్టబెట్టారు. దీంతో చట్ట సభలలో ఉన్న వారందరికీ మొట్టమొదటి సారి పదవులు లభించనట్లైంది.

# దేశ రాజకీయాల్లో చంద్రబాబు ?

### ముఖ్యమంత్రి రేసులో యనమల, కోడెల



**రాజధాని వార్తలు డెస్క్ :** మోడీ వ్యతిరేక ఉద్యమంలో భవిష్యత్ లో పూర్తి సమయం కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భావిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది. గత రెండు వారాలలో చంద్రబాబు మోడీ వ్యతిరేక ప్రచారాన్ని ముమ్మరం చేసి బెంగళూరు, చెన్నై లలో జె.డి.ఎస్, డి.ఎం.కె నాయకులు దేవగౌడ, కుమారస్వామి, స్టాలిన్‌లను కలుసుకున్న విషయం తెలిసిందే. అతి త్వరలో పశ్చిమ బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని కూడా కలవబోతున్నట్లు ఆయన స్వయంగా ప్రకటించారు. మోడీ వ్యతిరేక కూటమికి స్పష్టమైన రూపం ఇవ్వడానికి అవసరమైతే దేశ రాజకీయాలలో ప్రత్యక్ష పాత్ర పోషించడానికి న్యూడిల్లికి మకాం మార్చే విషయం కూడా చంద్రబాబు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక వేళ ఇదే జరిగితే రాష్ట్రంలో ముఖ్యమంత్రి పదవి ఖాళీ అవుతున్నందున సీనియార్టి ప్రాతిపదికన ఆ పదవికి ప్రయత్నించాలనీ స్పీకర్ కోడెల శివ ప్రసాద్, ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ప్రయత్నించబోతున్నట్లు తె.దే.పా వర్గాలు తెలుపుతున్నాయి. యనమల రామకృష్ణుడు స్పీకరుగా, కోడెల మంత్రిగా గతంలో పనిచేసిన విషయం విదితమే.

# కరవు మండలాల పరిహారం ఎన్నడో?



**రాజధాని వార్తలు, బ్యూరో - అమరావతి :** కేంద్ర ప్రభుత్వానికి పంపాల్సిన కరవు మండలాల జాబితా ఇంకా పెండింగ్‌లోనే ఉంది. నివేదికే పంపకపోతే నిధులు విడుదలలో తీవ్ర జాప్యం తప్పదనే ఆందోళన వ్యక్తం అవుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఈఏడాది ఖరీఫ్ సీజన్‌లో తీవ్ర వర్షాభావం నెలకొంది. దీనివలన రాయలసీమలోని కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరుతోపాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలో తీవ్ర కరవు తాండవించింది. నైరుతి రుతుపవనాల వలన ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం వలన పంటలను సాగు చేయలేకపోయారు. అలాగే గుంటూరు, కృష్ణా, విజయనగరం జిల్లాలలో వివిధ మండలాలలో కూడా కరవు నెలకొంది. ఈనేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం రంగంలోకి దిగి కరవుపై సర్వే చేసింది. వివిధ దశలలో 347 కరవు మండలాలను ప్రకటించింది. ఈనేపథ్యంలో సుమారు రూ. 1,500కోట్లు పరిహారం కోసం కేంద్రానికి నివేదికలను పంపాల్సి ఉంది. అయితే తొలిదఫాలో ప్రకటించిన 248 మండలాలకి సంబంధించిన నష్టం రూ. 725కోట్లు ప్రతిపాదనలను కేంద్రానికి నివేదించారు. తర్వాత దఫాలలో ప్రకటించిన 99 మండలాల నష్టం, తొలిదఫాలో ప్రకటించిన మండలాలలో పెరిగిన విస్తీర్ణంకి చెందిన సుమారు రూ. 750కోట్ల జాబితాను కేంద్రానికి పంపలేదు. దీంతో రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తుంది. నివేదికలు పంపడంలోనే జాప్యం జరిగితే తర్వాత పరిహారం విడుదలకు మరింతగా జాప్యం జరుగుతుందనే ఆందోళన వ్యక్తం అవుతుంది. అయితే ఆయా జిల్లాలకు చెందిన ఎన్యూమరేషన్ బృందాల నుంచి నివేదిక రావడంలో ఆలస్యం జరగడం వలనే

- మిగతా 2 లో

## సంస్మరణసభ




ఎన్ఆర్ఐ వైద్యకళాశాల వ్యవస్థాపక అధ్యక్షుడు డైరెక్టర్ డా. అక్కినేని సుదర్శనరావు సంస్మరణసభ మంగళగిరిలోని సీకే కనెక్షన్ సెంటర్‌లో జరిగింది. ఈ సభకు రాయపాటి సాంబశివరావు, (ఎమ్.పి) తెనాలి శ్రావణ్‌కుమార్ (ఎమ్మెల్యే) ఆలపాటి రాజా (ఎమ్మెల్యే), కాట్రగడ్డ బాబు, నన్నపనేని రాజకుమారి మరియు కళాశాల విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

AMARAVATHI WELFARE COUNCIL
TRIPLE "S" HOSPI HOME

' a home away home for elders '
under the aegis of Spoorthy Empowerment and Livelihoods welfare society in association with Amaravathi welfare council and Trinayana Welfare Foundation.

- Are you concerned about your elderly parents?
- Are you unable to help them go about their daily lives because of your hectic work schedule?
- Do you live so faraway from them now that despite your twice yearly visits they need more help than they did a year ago?
- Has it become chalenging for them to do every day jobs on their own like doctor's appointments, personal errands and household work?
- If you answered YES to any of these questions, you need Triple S hospi home's unique in-home services for the elderly in and around AP and Telangana.
- we provide all types of assistance to your elderly loved ones,that is completely flexible and customized to suit every family's need.
- With our help you can give them the care and attention they need to allow them to continue living in the comfort of their own homes.
- We also provide emergency care,travel assistance,post-operative and rehabilitative care,and physiotherapy. In addition,we provide regular visits by our physicians and top Geriatric specialists at their home.
- Don't need medical atention? Do you just need someone to check in on your parents and keep them company a few times a week,or help them setup their laptop for a Skype call with you and the grand kids? We can do that too.
- We'l also send you regular monthly reports so you can track their progress with us.

Spoorthy





www.spoorthyngo.org **Why We?** 88861 11881, 70365 21002

- 10 years of hands on experience in training and facilitation of Home nurse services (associated with the Indian Red Cross Society)
- Services delivered at home
- Professional,consistent and reliable services
- A membership package to suit every need
- Compassionate,dedicated and trained sahayak staff
- Expert panel of qualified physicians and medical professionals
- Regular progress reports to family members delivered any where in the world.

safe-secure-service

ఔత్సాహిక మహిళలు మరియు
యువతులకు ఆహ్వానం
(18 నుండి 35 సం॥ల లోపు)
బేసిక్ నర్సింగ్ ప్రొసీజర్స్ పై శిక్షణ
కనీసం చదువుకున్న మరియు
ఒంటరి మహిళలకు ఉపాధితో
కూడిన ఉచిత శిక్షణ

## రాజధాని వార్తలు కలం

### ఇప్పుడా ?

ఎన్నికలకు ముందు మంత్రివర్గ విస్తరణ.. పక్కరాష్ట్రం తెలంగాణ ఎన్నికల కోలాహలంలో ఉండగా, మరోపక్క బీజేపీయేతర పక్షాలన్నీ ఏకం కావాలంటూ కాలికి బలపం కట్టుకొని పార్లమెంటు ఎన్నికలకు చక్రం తిప్పుతూ, సీఎం రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ జరపడం విస్తుగొలుపుతోంది. ఇన్నాళ్లూ.. ముస్లింమైనార్టీలకు, గిరిజనులకు ప్రాతినిధ్యం లేకుండా , అన్ని మైనార్టీల పండగలకు కూడా ముఖ్యమంత్రి ఆయన మంత్రివర్గం టోపీలు పెట్టుకొని రంజాన్ తోఫా పేరుతో వారి ఫోటోలతోనే హోర్డింగులు, బస్సులపై పోస్టర్లు, పత్రికల్లో ప్రకటనలు ఇచ్చి, ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ జరపడం చంద్రబాబుకే చెల్లింది. ప్రతిపక్షాలు ఎంత గోలపెట్టినా.. వామపక్షాలు ఎంత ఎద్దేవా చేసినా చలించని బాబు ఎన్నికల ముందు ఈ తతంగాన్ని జరపడం ఎందుకో తెలియంది కాదు.. అయితే రాజకీయాల్లో సమన్యాయం జరపడం, నమ్మకం కలిగించడం , విశ్వసనీయత చాలా ముఖ్యం. మైనార్టీల తరపున శాసనసభ ఛైర్మన్ ఫరూక్, ఇటీవల మావోయిస్టులు జరిపిన ఘాతుకంలో ప్రాణాలు కోల్పోయిన కిడారి సర్వేశ్వరరావు కుమారుడు శ్రవణ్‌లను ఎంపిక చేసి ఆదివారం ఉదయం 11.45 గంటలకు వారితో ప్రమాణం చేయించడం ఎంతవరకు సబబు.. చంద్రబాబును ఎదురు చెప్పకూడదనే భయంతోనో, రెండు రోజులు పదవిలో ఉన్నా మంత్రిగా పేరుంటుందనో తప్ప.. ఆత్మాభిమానం ఉన్న ఎవరూ ఈ మంత్రిపదవులకు ఒప్పుకోరన్నది సత్యం. వాస్తవానికి ఆయా వర్గాలకు ఇది అవమానం కూడా.. ఎందుకంటే మంత్రిగా ఉంటే పూర్తిగా బాధ్యతలు నిర్వహించాలి. అందుకు అధిష్టానం అవకాశం ఇవ్వాలి. ఆదరాబాదరాగా మంత్రిపదవులు కెటాయించి, అంతలోనే ఎన్నికల సమరాంగణంలోకి దూకి ప్రత్యర్థులను మట్టికరిపించాలనడం సరికాదు. సైన్యంలోకి నియామకాలు జరిపేముందే యుద్ధవిద్యలన్నీ నేర్పుతాం... శిక్షణలేకుండా రణరంగంలోకి దింపడమంటే వారి ప్రాణాలను హరించడమే.. అలాగే ఆయా వర్గాలకు మేలు జరగాలంటే ఐదేళ్లపాటు పదవిలో ఉండటం ముఖ్యం ..ఆఖరు నిముషంలో మంత్రి పదవి ఇచ్చినా చేసేది ఏముంటుంది ? మరో రెండు,మూడు నెలల్లో ఎన్నికల కోడ్ అమలు లోకి వస్తుంది. ఈ లోపు రెండు వర్గాల మంత్రులు ప్రజలకు ఎంతమేరకు జవాబుదారీ వహిస్తారు ? రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేసి ఎట్టకేలకు ఏడాది క్రితమే గిరిజన సలహా మండలిని ఏర్పాటు చేసింది. కిడారి శ్రవణ్ మంత్రిగా ఎన్నికయితే ఆరునెలల్లో ఆయన ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీగా ఎన్నిక కావాల్సి ఉండగా, ఆరునెలల్లో సార్వత్రిక ఎన్నికలు వస్తున్నాయి. ఆరోగ్యశాఖ మంత్రిగా బీజేపీకి చెందిన కామినేని శ్రీనివాస్ రాజీనామాచేసిన అనంతరం ఇంతవరకు ఆ శాఖకు మంత్రిలేనే లేరు. రాష్ట్రంలో డెంగీ, చికెన్‌గున్యా, వైరల్ ఫీవర్లు విజృంభిస్తున్నా పట్టించుకున్న నాథుడే లేకుండా పోయారు. ఈ పరిస్థితుల్లో ఉండవల్లిలోని సీఎం ఇంటిప్రక్కన ఉన్న గ్రీవియన్స్ సెల్‌లో మంత్రి వర్గ విస్తరణ జరపాలని నిర్ణయించడం విడ్డూరం. దీనిపై రాష్ట్ర ప్రజలు ఏ విధంగా ప్రతిస్పందిస్తారో చూడాలంటే మరో ఆరునెలలు ఆగాల్సిందే..

# ప్రజాస్వామ్యవాది నెహ్రూ

(నెహ్రూ129 జయంతి సందర్భంగా)

**భారత దేశ ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రజాస్వామ్యవాది, లౌకికతత్వాన్ని మనసా, వాచా కట్టుబడి ఉన్నవారు. దేశాన్ని అభివృద్ధి పరచడంలోనూ, అంతర్జాతీయంగా అలీనవిధానాన్ని అవలంభించి ఏ అగ్రదేశానికి కొమ్ము కాయకుండా భారత దేశానికి గుర్తింపు గౌరవాన్ని తెచ్చినవారు నెహ్రూ.**



హంగు,ఆర్బాటాలు లేకుండా సామాన్య ప్రజలు లాగే ట్రాఫిక్ నిబంధనలను పాటించిన ఏకైక ప్రధాని కూడా ఆయనే. ఒకసారి ఒక మహిళ స్వాతంత్ర్యానంతరం నీవు ప్రధానివయ్యావు... దీంతో నాకేం ఒరిగిందని, ఆయన కాలర్ పట్టుకొని అడగ్గా, నీకు నా కాలర్ పట్టుకొని ప్రశ్నించే అధికారం ఇచ్చిందని నమ్రతగా తెలిపారు నెహ్రూ.

ఆయన హయాంలోనే బాక్రానంగల్, నాగార్జునసాగర్ వంటి అతిపెద్ద ప్రాజెక్టులు రూపొందాయి. వాటి ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ ఇవి ఆధునిక దేవాలయాలన్నారు.

అయితే ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం నెహ్రూపై బురదజల్లే కార్యక్రమం చేపట్టింది. స్టాచ్యూ ఆఫ్ యూనిటీ పేరుతో ఉపప్రధాని, హోం మంత్రిగా ఉన్న పటేల్ విగ్రహాన్ని నెలకొల్పడమే కాకుండా నెహ్రూ ఆయనకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదన్న ఆరోపణలతో కాంగ్రెస్ దివంగత నేతల్లో కొంతమందిని తమకు అనుకూలంగా మార్చుకునే కుటిల యత్నాలను చేస్తూ, చరిత్ర వక్రీకరణకు ప్రస్తుత ప్రధాని మోడీ ప్రయత్నిస్తున్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడంలో ముందున్న ఆయన పటేల్ విగ్రహానికి రూ. 3000 కోట్లు ఖర్చు చేసింది. ఈ భారీ దుబారాకు ఆగ్రహించిన ఇంగ్లాండు భారత్‌కు ఇస్తామన్న నిధులను ఆపివేసింది. అంతర్జాతీయంగా చమురురేట్లు భారీగా తగ్గినప్పటికీ, సామాన్యుడి నడ్డి విరిచి ప్రతిరోజు పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి ఆ డబ్బులను విగ్రహ స్థాపనకు ఖర్చుచేసింది బీజేపీ ప్రభుత్వం. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ రూ.900 కోట్లు, ఓఎన్‌జీసీ రూ.500 కోట్లు,భారత్ పెట్రోలియం రూ. 250 కోట్లు, ఆయిల్ ఇండియా కార్పొరేషన్ రూ.250 కోట్లు, గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ రూ. 250 కోట్లు, పవర్ గ్రిడ్ రూ.125, గుజరాత్ మినరల్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రూ.100 కోట్లు, ఇంజనీర్స్ ఇండియా రూ. 50 కోట్లు, పెట్రోనెట్ ఇండియా రూ.50 కోట్లు, బాల్మమిర్ లాయర్ రూ. 50 కోట్లు వెచ్చించాయి. ఇవన్నీ ప్రభుత్వ రంగ సంస్థలే ప్రజలంతా పన్నులరూపంలో చెల్లించింది మోడీ విగ్రహాలకు వాడుకున్నారు. ఇందులో అనిల్, ముఖేష్ అంబానీలు, గౌతం ఆదాం, బాబారామ్‌దేవ్ వంటి వారు ఒక్కరూ లేరు. ప్రభుత్వం వీరికోసం అనేక దేశవనరులను దోచి పెడుతున్న విషయం తెలిసిందే. కార్పొరేట్ సామాజిక కార్యక్రమాలు కోసం వెచ్చించే వారు సైతం ఒక్కనయా పైసాకూడా విగ్రహస్థాపనకు విదల్చలేదని గుర్తుపెట్టుకోవాలి.

విగ్రహానికి పెట్టిన ఖర్చుతో 162 వ్యవసాయ ప్రాజెక్టులు, 2 అంగారక యాత్రలు, 6 చంద్రయానాలు, 5 సోలార్ పవర్ ప్లాంట్లు, రెండు అఖిల భారత వైద్యవిద్యా కళాశాలలు, రెండు ఐఐటీలు నెలకొల్పవచ్చు. **చూడండి కేంద్ర ప్రభుత్వం ఎంత దారుణంగా వ్యవహరిస్తోందో ? దేశభవిశ్యత్‌కోసం ఖర్చుపెట్టాల్సింది పోయి వైజ్ఞానికంగా ఏది సాధించినా ఇది మన పురాణాల్లో ఉంది. ఇతిహాసాల్లో ఉందంటూ ఊకదంపుడు ప్రసంగాలు చేసి, దేశాన్ని, యువతను నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వం ఎక్కడ ? దేశ అభివృద్ధిని కాంక్షిస్తూ, విలువలతో కూడిన రాజకీయాలు నడిపిన నెహ్రూ ఎక్కడ ? దేశంలో పిడికెడు మెతుకులు లేక రోజూకు 3,500 మంది పిల్లలు ఆకలితో మరణిస్తుంటే, అంతటి విగ్రహం కట్టడం దేశభక్తి అని అనిపించుకుంటుందా** ? అదే డబ్బుతో వర్సిటీలు కట్టినా యువతకు నాణ్యమైన విద్య, ఉపాధి దొరికేది.

**– బోస్**

## ఏపీ సచివాలయంలో కేబినెట్ సమావేశం



**రాజధాని వార్తలు, అమరావతి :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన వెలగపూడి సచివాలయంలో ఏపీ కేబినెట్ సమావేశం ఇటీవల జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చలు జరిపి.. నిర్ణయాలు తీసుకుంది. ఏపీ కేబినెట్ నిర్ణయాలు

- కేంద్రం నెరవేర్చని హామీలను రాష్ట్రమే చేపట్టాలని..
- రాయలసీమ స్టీల్ కార్పొరేషన్ ఏర్పాటుకు కేబినెట్ నిర్ణయం
- నెల రోజుల్లో కడప స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన..
- ప్రైవేట్ సంస్థలతో కలిసి ప్రభుత్వ జాయింట్ వెంచర్ దిశగా ప్రయత్నాలు...
- పీపీపీ మోడల్‌లో వైజాగ్ మెట్రో చేపట్టాలని నిర్ణయం
- రూ. 8,300 కోట్లతో 42 కిలోమీటర్ల మేర వైజాగ్ మెట్రో
- ప్రపంచంలోనే పీపీపీ మోడల్‌లో నిర్మితమవుతున్న... రెండో అతి పెద్ద మెట్రో రైల్ ప్రాజెక్టు వైజాగ్ మెట్రో, 4,200 కోట్ల రుణం ఇచ్చేందుకు కొరియా ప్రభుత్వం ముందుకొచ్చింది.
- గాజువాక-కొమ్మాది- 30 కి.మీ, గురుద్వారా-ఓల్డ్ పోస్టాఫీసు-5.25 కి.మీ..
- తాటిచెట్లపాలెం- వాల్తేరు మధ్య 6.5 కి.మీ మెట్రో రైలు
- అన్న క్యాంటీన్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు
- గ్రామీణ ప్రాంతాల్లో 152 అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు ఆమోదం తెలుపుతూ కేబినెట్ నిర్ణయాలు తీసుకుంది. కాగా రామాయపట్నం పోర్ట్ ఏర్పాటుపైనా కేబినెట్‌లో చర్చ జరిగింది

## అభివృద్ధిలో ఇంజనీర్లదే కీలక పాత్ర

**రాజధాని వార్తలు, అమరావతి :** ఆధునిక నిర్మాణాల గమనంలో సామాజిక-ఆర్థిక అభివృద్ధిలో ఇంజనీర్లు ఎంతో కీలకమైన పాత్రను పోషిస్తున్నారని రాష్ట్ర ఐటీ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడలో ది ఇన్స్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా ఆధ్వర్యంలో 'సామాజిక ఆర్థిక అభివృద్ధి-ఇంజనీర్ల పాత్ర' అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ నిర్మాణ రంగంలో విప్లవాత్మక మార్పులతో పాటు నూతన అవిష్కరణలకు ఇన్సిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ వేదికగా నిలుస్తోందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నూతన అవిష్కరణలతో ఇంజనీరింగ్ విభాగం ప్రపంచంపై తన ప్రభావాన్ని చూపడంతో పాటు మార్పు కూడా రావడం జరిగిందన్నారు. నేటి ఆధునిక సమాజంలో ఇంజనీర్లు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సైన్స్, సమాజానికి మధ్య వారధిగా నిలిస్తున్నారన్నారు. మొదటి పారిశ్రామిక విప్లవం దగ్గర నుండి ఇప్పటివరకు ఇంజనీర్లు అనేక సమస్యలు పరిష్కరించారన్నారు. ప్రముఖ ఇంజనీర్ యార్లగడ్డ శ్రీరాములు జయంతీ వేడుకలను పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని




నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు. సమైఖ్య రాష్ట్రంలో ఎన్నో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుల నిర్మాణంలో శ్రీరాములు ప్రముఖ భూమికను నిర్వహించారన్నారు. విజయవాడ ధర్మల్ పవర్ స్టేషన్ స్టేజ్-2, విజ్జేశ్వరం, రాయలసీమ, విజయవాడ, కొత్తగూడెం ధర్మల్ పవర్ స్టేషన్‌ల వివిధ స్టేజీల నిర్మాణాలలో విశేషమైన పర్యవేక్షణ చేపట్టిన వ్యక్తి ఇంజనీర్ శ్రీరాములు అని వక్తలు పేర్కొన్నారు. అనంతరం నిర్వాహకులు మంత్రి నారాలోకేష్‌ను మెమొంటోతో సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా యువ ఇంజనీర్లతో మంత్రి నారా లోకేష్ పలు అంశాలపై చర్చించారు.

## టిప్పు జయంతికి కర్ణాటకలో హై అలర్ట్

**బెంగళూరు :** మైసూరు మహారాజు టిప్పు సుల్తాన్ జయంతి సందర్భంగా కర్ణాటకలో హైఅలర్ట్ ప్రకటించారు. టిప్పు జయంతి నిర్వహణపై బీజేపీ, హిందూ సంస్థల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జయంతి వేడుకలు నిర్వహిస్తే పెద్ద ఎత్తున నిరసనకు దిగుతామని బీజేపీ ప్రకటించింది. అయినప్పటికీ కాంగ్రెస్-జేడీఎస్ ప్రభుత్వం టిప్పు జయంతిని జరిపేందుకు సిద్ధమైంది. దీంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు రాష్ట్రమంతా హైఅలర్ట్ ప్రకటించింది. హుబ్బళ్లి, ధార్వాడ, శివమొగ్గ తదితర ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు జారీ చేసింది. బెంగళూరు, మైసూరు, కొడగు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం నుంచే 144 సెక్షన్‌ను అమలుచేసింది. ఇప్పటికే కొన్ని చోట్ల ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. టిప్పు జయంతి వేడుకల ప్రధాన కార్యక్రమాన్ని విధానసౌధలో నిర్వహిస్తున్నారు. అయితే ఈ వేడుకలకు సీఎం కుమారస్వామి హాజరుకావడం లేదు. ఉపముఖ్యమంత్రి పరమేశ్వర ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. తప్పనిసరి విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచిండంతో సీఎం కుమారస్వామి జయంతి వేడుకలకు రావట్లేదని ముఖ్యమంత్రి కార్యాలయం వర్గాలు వెల్లడించాయి. అయితే సెంటిమెంట్ కారణంగానే కుమారస్వామి హాజరుకావడం లేదనే వార్తలు కూడా



వినిపిస్తున్నాయి. టిప్పు జయంతి వేడుకలు చేస్తే తమ కుటుంబానికి చెడు జరుగుతుందని సీఎం కుటుంబం భావిస్తోందట. అందుకే గతంలోనూ జేడీఎస్ పార్టీ వాటికి దూరంగా ఉంటూ వస్తోందని గౌడ కుటుంబానికి సన్నిహితులు తెలిపారు.

## 'సర్కార్' ఎపిసోడ్‌లో ప్రభుత్వానికి విజయ్ ఫ్యాన్స్ షాక్

**తమిళనాడు :** ప్రముఖ దర్శకుడు మురుగదాస్ తెరకెక్కించిన తమిళ చిత్రం 'సర్కార్'. ఈ సినిమాలో హీరోగా విజయ్ నటించాడు. సెన్సార్ పూర్తి చేసుకుని సినిమా విడుదలయిన తర్వాత చిత్రంపై వివాదం నెలకొంది. సినిమాలోని కొన్ని సన్నివేశాలు అన్నాడీఎంకే ప్రభుత్వ పథకాలను విమర్శించే విధంగా ఉన్నాయని వెంటనే వాటిని తొలగించాలని అన్నాడీఎంకే కార్యకర్తలు, నేతలు 'సర్కార్' సినిమా ప్రదర్శితమవుతున్న థియేటర్ల ముందు ఆందోళన చేసి, విజయ్ కటౌట్లను ధ్వంసం చేశారు. దీంతో ఉచిత పథకాలకు సంబంధించి సినిమాలో విజయ్ చెప్పే డైలాగ్స్‌ను, సీన్స్‌ను చిత్రబృందం తొలగించింది. తమ హీరో సినిమా పోస్టర్లను తగలబెట్టడం, కటౌట్లను ధ్వంసం చేసి..




సీన్లు కట్ చేయడానికి కారణమైన అన్నాడీఎంకే ప్రభుత్వ వైఖరిపై విజయ్ అభిమానులు తీవ్ర ఆగ్రహంతో రగిలిపోయారు.

అన్నాడీఎంకే ఎన్నికల సమయంలో ఇచ్చిన ల్యాప్‌టాప్‌లు, ఫ్యాన్లు, మిక్సీలను రోడ్లపైకి విసిరికొట్టిన విజయ్ అభిమానులు.. మీ ఉచిత వస్తువులు మాకొద్దంటూ అన్నాడీఎంకే పట్ల తమ నిరసన వ్యక్తం చేశారు. మరికొందరు అభిమానులు జయలలిత హయాంలో ఇచ్చిన టేబుల్ ఫ్యాన్స్, టీవీలు, గ్రైండర్లను తగులబెట్టారు. తమ అభిమాన హీరో సినిమా సన్నివేశాలను తొలగించడానికి కారణమైన అన్నాడీఎంకే ప్రభుత్వానికి నిరసనగా ఇలా చేసినట్లు వీడియోలో అభిమానులు చెబుతున్నారు. ఈ చిత్రాలు, వీడియోలను సోషల్ మీడియాలో విజయ్ అభిమానులు పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియోలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి.

## సోషల్ మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

### మంత్రి కొల్లు రవీంద్ర

**రాజధాని వార్తలు, అమరావతి :** సమాజంలో మంచిని ప్రోత్సహించే విధంగా సోషల్ మీడియా అంశాలు ఉండాలని యువజన, క్రీడలు, న్యాయ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శుక్రవారం నగరంలోని ఏ-ప్లస్ కన్వెన్షన్ హాల్‌లో సోషల్ మీడియా సమ్మిట్ అవార్డ్స్-2018 కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా ఎంతో వేగంగా విస్తరించిందన్నారు. సోషల్ మీడియాలో అనుకూల, వ్యతిరేక వార్తలు ఎక్కువగా ఉంటున్నా వ్యతిరేక వార్తలు పట్ల యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇలాంటి వేదికలలో సోషల్ మీడియాలో వచ్చే వ్యతిరేక వార్తలపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా



లాంటి వేదికలు అమరావతి రాజధానికి తీసుకురావడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి కృషి ఎంతో ఉందన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ ఒకప్పుడు ఉదయం లేవగానే మంచి, చెడు కోసం పంచాంగం చూసేవాళ్లమని ఇప్పుడు లేవగానే ప్రతి ఒక్కరు మొబైల్ ఫోన్‌తో పాటు ట్విట్టర్, య్యూట్యూబ్, ఫేస్‌బుక్ లు చూస్తున్నారన్నారు. ఇప్పుడు యువత ఎక్కువగా సోషల్ మీడియాకు ఎడిక్ట్ అయిపోయారని ఈ పరిస్థితుల నుంచి యువత బయటకు రావాల్సి ఉందన్నారు. పర్యాటకశాఖ సిఈవో హిమాన్షు శుక్లా మాట్లాడుతూ సోషల్ మీడియా సమ్మిట్ అవార్డ్స్-2018 రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నామన్నారు. మొదటి రోజు వెయ్యి మంది డెలిగేట్స్ హాజరై సోషల్ మీడియాలో చోటుచేసుకుంటున్న వివిధ అంశాలపై చర్చించారన్నారు. ప్రముఖ క్రికేటర్ వి.వి.యస్ లక్ష్మణ్ సోషల్ మీడియా పాత్రపై వివిధ అంశాలు సదస్సుకు హాజరైన డెలిగేట్స్ తో చర్చించారు. ప్రముఖ బాలీవుడ్ నటి స్వర భాస్కర్ సామాజిక అంశాలపై సోషల్ మీడియా ప్రభావం ఎలాంటి ప్రభావం చూపిస్తుందో డెలిగేట్స్ తో చర్చించటం జరిగింది. సోషల్ మీడియా సమ్మిట్ అవార్డ్స్-2018 మొదటి రోజు కార్యక్రమంలో సోషల్ మీడియా యాక్టివిస్టులు, కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కరవు మండలాల పరిహారం ఎన్నడో?

(మొదటిపేజీ తరువాయి)

ఇలాంటి పరిస్థితి నెలకొందని ఉన్నతాధికార్లు అంటున్నారు.

**అనంతపురం, చిత్తూరులలో అత్యధిక కరవు మండలాలు**

రాష్ట్రంలో అత్యధికంగా అనంతపురం, చిత్తూరు జిల్లాలలో కరవు మండలాలు ఏర్పడ్డాయి. అనంతపురం జిల్లాలో 63 మండలాలు, చిత్తూరుజిల్లాలో 63 మండలాలులో కరవు ఉన్నట్లు ప్రకటించారు. అలాగే ప్రకాశం జిల్లాలో 56, కర్నూలు జిల్లాలో 50, కడప జిల్లాలో 51, గుంటూరు 11, కృష్ణా 3, విజయనగరం జిల్లాలో 4 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారు. మొత్తంగా రాష్ట్రంలో తొమ్మిది జిల్లాలలో కరవు పరిస్థితి నెలకొంది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటివరకు 347 మండలాలలో కరవు ఉన్నట్లు గుర్తించి కరవు మండలాలుగా ప్రకటించారు. అయితే ఇంకా కొన్ని జిల్లాలలో ఎన్యూమరేషన్ బృందాలు కరవుపై కసరత్తు చేస్తున్నాయి. ఆగస్టునెలలో వర్షాలు కురిస్తే సాగు విస్తీర్ణం పెరుగుతుందని వ్యవసాయశాఖ ఆశించింది. అయితే ఆగస్టునెలలో కూడా వర్షపాతం లోటుగా నమోదు అయ్యింది. ఈనేపథ్యంలో సాగు విస్తీర్ణం దారుణంగా పడిపోయిన మండలాలు పెరగనున్నాయి.

**7జిల్లాలలో లోటు వర్షపాతం**


ఖరీఫ్ సీజన్‌లో సగటు వర్షపాతం జిల్లాల వారీగా పరిశీలిస్తే కడపజిల్లాలో సాధారణ వర్షపాతం 393.5 మిల్లీమీటర్లు కాగా 212.8 మిల్లీమీటర్లు నమోదు అయ్యింది. అంటే ఇక్కడ 52.5మిల్లీమీటర్లు లోటుగా నమోదు అయ్యింది.

## నేడు జాతీయ మైనారిటీ సంక్షేమ దినం

**మైనారిటీ కార్పొరేషన్ ఛైర్మన్ హీదాయత్**

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** తెలుగుదేశం పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆదివారం (11-11-2018) జాతీయ మైనారిటీ సంక్షేమ దినంగా జరుపుతున్నామని మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఎండీ హీదాయత్ చెప్పారు. కడపలో జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటా రన్నారు. ప్రతి జిల్లాలో కలెక్టర్ల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## రిపబ్లిక్ డే అతిథిగా ఆఫ్రికా దేశాధ్యక్షుడు



**న్యూఢిల్లీ:** వచ్చే ఏడాది గణతంత్ర దినోత్సవానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నో చెప్పడంతో ఆఫ్రికా దేశాధినేతను ముఖ్య అతిథిగా పిలవాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు కిరిల్ రమఫోసాను గణతంత్ర వేడుకలకు ఆహ్వానించే అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి. త్వరలోనే ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడుతుందని సదరు వర్గాలు వెల్లడించాయి. జనవరి 26న జరిగే గణతంత్ర వేడుకలకు హాజరుకావాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను భారత ప్రభుత్వం ఆహ్వానించింది. అయితే ఆ సమయంలో ఊపిరిసలపని పనులు ఉండటంతో ట్రంప్ వేడుకలకు రాలేరని తెలిపినట్లు వార్తలు వచ్చాయి. దీంతో మొత్తం నలుగురు ప్రముఖుల పేర్లను పరిగణనలోకి తీసుకోగా.. వీరిలో దక్షిణాఫ్రికా దేశాధ్యక్షుడి పేరు ఖరారు చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి. త్వరలోనే ఈ విషయాన్ని ప్రధాని మోడీ అధికారికంగా ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఆరేళ్లుగా ప్రపంచ దేశాలకు చెందిన ప్రముఖ నేతలు మన గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. 2013లో భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నంగ్యేల్ వాంగ్‌చుక్, 2014లో జపాన్ ప్రధాని షింజో అబే, 2015లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా, 2016లో అప్పటి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఫ్రాన్స్‌వో హొలన్, 2017లో యూఏఈ యువరాజు మహ్మద్ బిన్ జయేద్ అల్ నయన్, గతేడాది ఆసియాన్ దేశాధినేతలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇప్పటివరకు దక్షిణ అమెరికా, ఆఫ్రికా దేశాల నుంచే ఏ నేత గణతంత్ర వేడుకలకు రాలేదు. దీంతో ఈసారి దక్షిణాఫ్రికా దేశాధ్యక్షుడు కిరిల్‌ను ఆహ్వానించాలని ప్రభుత్వం భావిస్తోందట. అయితే దీనిపై విదేశాంగ శాఖ నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

## ఇస్రో సదస్సుకు గౌసియాబేగం



**జనగామ:** డెహ్రాడూన్‌లో జరిగే ఇస్రో జాతీయ సదస్సుకు జనగామ జిల్లా సైన్స్ అధికారి గౌసియాబేగం ఎంపికయ్యారు. ఈ నెల 15, 16 తేదీల్లో అంతరిక్ష విభాగం భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో డెహ్రాడూన్‌లో జరిగే జాతీయ సదస్సుకు దేశ వ్యాప్తంగా 80 మంది హాజరవుతుండగా అందులో తెలంగాణకు చెందిన నలుగురు అధికారులు ఎంపికయ్యారు. జనగామ జిల్లాకు చెందిన గౌసియాబేగం ఈ సదస్సుకు హాజరు కానున్నారు. ఇస్రో జాతీయ సదస్సుకు ఎంపికైన జిల్లా సైన్స్ అధికారి గౌసియాబేగంను డీఈవో యాదయ్యతో పాటు పలువురు అధికారులు అభినందించారు.

## ప్రాణాపాయస్థితిలోని ప్రయాణికుడిని కాపాడిన జ్యోతి

**రాజధాని వార్తలు, మండపేట :** విజయవాడ నుండి కాకినాడ ఆర్.టి.సి బస్సులో అర్థరాత్రి దాటాక ప్రయాణికుడు అస్వస్థతకు గురై ఫిట్స్ రావటంతో అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. అదే బస్సులో ప్రయాణిస్తున్న మహిళ యస్.జ్యోతి చొరవతో బస్సును మండపేట నగరంలోని ఆసుపత్రి దగ్గర ఆపి చికిత్స చేయించారు. అనంతరం బంధువులకు ఫోన్ చేసి సమాచారం అందించారు. తోటి ప్రయాణికుడికి సహాయం చేసిన జ్యోతిని డ్రైవరుతో సహా పలువురు ప్రశంశించారు. కృష్ణాజిల్లా చల్లపల్లి గ్రామంలో టీచర్‌గా పనిచేస్తున్న జ్యోతి పలుసహాయ కార్యక్రమాలు చేస్తున్నానని తెలిపారు. సత్యసాయి బాబా సేవా కార్యక్రమాల వల్ల ప్రభావితమై ప్రయాణికుడిని కాపాడినందుకు సంతోషంగా ఉందని ఆమె తెలిపారు.

# సానుభూతికాదు..
# అవకాశాలివ్వండి..

**అమ్మాయిలు అందంగా ఉంటే చాలదు..అణకువగా ఉండాలంటూరు, అందం, అణకువ ఉంటే చదువు కావాలంటారు. చదువుంటే ఉద్యోగం ఉండాలి అంటారు మొత్తం మీద ఏ ఏదో ఒకటి తక్కువైందని పేరుపెడుతూనే ఉంటారు. అదే పుట్టుకనుంచి వినికిడి లోపంతో ఉంటే ఇంకెన్ని హేళనలు, సూటిపోటీ మాటలు పడాల్సి ఉంటుందో .. అయినా వాటన్నింటినీ జయించి 2018 అందగత్తె కిరీటం కైవసం చేసుకుందంటే ఎంతటి ఆత్మవిశ్వాసం ఉండాలి ? నిషిత దుడేజా గురించి ఈ వారం తెలుసుకుందాం..**





ఆమె

హర్యానాలోని పానిపట్‌కు చెందిన నిషితకు పుట్టుకతోనే వినికిడి లోపం ఉంది. అయినా సరే తన అవకరాన్ని పట్టించుకోకుండా ముమ్ముందుకు సాగి 2018 ఆసియా కిరీటాన్ని దక్కించుకుంది. ఇందుకోసం ఆమె అనేక ఎడిషన్లకు హాజరు కావాల్సి వచ్చింది. 18వ ఎడిషన్లో ఆమెను విజయం వరించింది. దేశంలోనే మొదటిసారి బధిరుల అందగత్తె కిరీటాన్ని దక్కించుకున్న వనితగా నిషిత రికార్డు కెక్కింది. చెక్‌రిపబ్లిక్ రాజధాని ప్రాగ్యూలో జరిగిన ఈ పోటీల్లో చైనా, థాయిలాండ్, తైవాన్, ఇజ్రాయిల్ , చెక్‌రిపబ్లిక్, బెలారస్, మెక్సికో, దక్షిణాఫ్రికాల నుంచి అందగత్తెలు హాజరయ్యారు. అయితే వారందరినీ వెనక్కితోసి నిషిత కిరీటం దక్కించుకుంది. ఆ విజయం సాధించిన తర్వాత 'ఏం ఆనందకర క్షణాలు... ఈ విజయం జీవితాంతం గుర్తుండిపోతుంది.. దేశం కోసం నేను కిరీటం తెచ్చాను..'అంటూ ఫేస్‌బుక్‌లో పోస్టు చేసింది. మిస్ అండ్ మిస్టర్ డెఫ్ వరల్డ్ పియాజెంట్‌గా ఎంపిక కావడం మరిచిపోలేని విషయం అని ఆమె స్పందించింది. ఇంతటి విజయం వెనుక నా తల్లిదండ్రుల సహాయ సహకారాలు, ప్రోత్సాహం ఎంతో ఉందని, దివ్యాంగులకు కావాల్సింది సానుభూతి కాదు..ప్రోత్సాహం, అవకాశాలు కావాలని అవి ఉంటే అందరికంటే ఎక్కువగానే విజయాలు నమోదు చేస్తామని ఆమె స్పష్టం చేసింది.

ఢిల్లీలోని వెంకటేశ్వర కళాశాల నుంచి గ్రాడ్యుయేట్ అయిన నిషిత ప్రస్తుతం ముంబై కాలేజ్ లో ఎంఏ ఎకనామిక్స్ చదువుతోంది. ఆమె మంచి టెన్నిస్ ప్లేయర్ కూడా.. 2013లో బల్గేరియాలోని సోఫియాలో జరిగిన బధిర ఒలంపిక్స్‌లో పాల్గొనగా, 2015లో లండన్‌లో జరిగిన నొట్టింగ్‌హామ్ ప్రపంచ బధిర టెన్నిస్ చాంపియన్ షిప్‌ను సాధించింది, 2017లో టర్కీలో జరిగిన ఒలంపిక్స్‌లోను ఆమె పాల్గొన్నారు. నిషిత మరిన్ని వరుస విజయాలు సాధించాలని ఆశిస్తూ.. రాజధాని వార్తలు అభినందనలు తెలుపుతోంది.

## కాలమ్

### ప్రజలారా అర్థం చేసుకోండి

ధ్రువపు ఎలుగుబంట్లును ఎలా వేటాడతారో తెలుసా? రెండువైపులా పదునుండే కత్తికి రక్తం పూసి ఎండబెట్టి పుల్లఐస్ లా తయారు చేసి తెల్లని మంచుపై అక్కడక్కడ గుచ్చుతారు.అవి ఎర్రగా కనిపిస్తా ఉంటాయి.వాటికి ఆకర్షితమై ఎలుగుబంట్లు నాకటం మొదలుపెడతాయి రక్తం కాస్తా కరిగి కత్తి పదునికి నాలుక కట్ అయ్యి రక్తం కారతా ఉంటుంది. అది తన రక్తమే అని గుర్తించక నాకుతానే ఉంటాయి ఎలుగుబంట్లు.చివరికి దాని రక్తం అదే త్రాగి అక్కడే పడి సచ్చిపోతుంది.

వాటికి, డబ్బులు తీసుకుని ఓటు వేసేవాడికి పెద్ద తేడాలేదు.

వాటిని చంపటానికి రక్తం పూసిన కత్తులు వాడతారు – మనలను నాశనం చేయటానికి మందు, 500 ల నోటును వాడతారు అంతే తేడా.

(సామాన్య ప్రజలనుద్దేశించి..)

## 29,30 తేదీల్లో ఢిల్లీలో రైతు కవాతు

**రాజధాని వార్తలు, అమరావతి :** ఆలిండియా కిసాన్ సంఘర్ష్ కో–ఆర్డినేషన్ కమిటీ (ఏఐకేఎస్‌సీసీ) ఆధ్వర్యంలో ఈనెల 29,30వ తేదీల్లో ఢిల్లీలో రైతు కవాతును నిర్వహిస్తున్నట్లు అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షుడు రావుల వెంకయ్య, ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రామచంద్రయ్య, కేవీవీ ప్రసాద్ తెలిపారు. ఈమేరకు గురువారం సంయుక్త ప్రకటన విడుదల చేశారు. గిట్టుబాటు ధరలు, రుణ విముక్తి చట్టాల సాధన కోసం దేశవ్యాప్తంగా 200లకు పైగా రైతు సంఘాలు ఏకమై ఏఐకేఎస్‌సీసీగా ఏర్పాటైనట్లు వివరించారు. రైతాంగ సమస్యల పరిష్కారంలో కేంద్రం విఫలమైందని, అందుకే పార్లమెంటుకు రైతు కవాతు నిర్వహించాలని కమిటీ కేంద్ర నాయకత్వం పిలుపునిచ్చిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ రైతాంగానికి, గ్రామీణ పేదలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించారని, రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్య లకు పాల్పడే దుస్థితి నెలకొందని తెలిపారు. రైతాంగ ఉత్పత్తులకు స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం మద్దతు ధరల హామీని కూడా గాలికొదిలేశారని విమర్శించారు. లాభసాటి మద్దతు ధరల గ్యారంటీ చట్టం, రైతులకు రుణభారం నుంచి విముక్తి చట్టం కావాలన్న బిల్లు ఆమోదానికి పార్లమెంటులో చర్చించాలని డిమాండు చేశారు. ఏఐకేఎస్‌సీసీ నాయకత్వం జూలై 20న రాజ్యసభలో, ఆగస్టు 3న లోక్‌సభలో ప్రైవేటు బిల్లులను ప్రవేశపెట్టిందని నాయకులు వెల్లడించారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో రైతుల సంక్షేమ బిల్లులపై చర్చించి ఆమోదించేలా ఒత్తిడి పెంచాలన్నారు. దేశంలోని 21 ప్రముఖ రాజకీయ పార్టీలు ఈ బిల్లులకు సంపూర్ణ మద్దతును ప్రకటించాయని తెలిపారు. కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఢిల్లీలో లక్షలాదిమంది రైతులతో జరిగే కవాతులో రాష్ట్రం నుంచి పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొనాలని కోరారు. మార్చ్‌పై రైతుల్లో అవగాహన పెంచేందుకు అన్ని జిల్లాల్లో రౌండ్‌టేబుల్ సమావేశాలు, సదస్సులు నిర్వహించి విస్తృత ప్రచారం చేయనున్నట్లు నాయకులు తెలిపారు.

## జనసేనలో మరో కాంగ్రెస్ మాజీ మంత్రి



**రాజధాని వార్తలు ప్రతినిధి, విజయవాడ:** ఏపీలో ఎన్నికలు దగ్గరపడుతుండటంతో నేతలు పార్టీలు మారుతున్నారు. ఇప్పటికే నక్సలైట్స్ చేతిలో విశాఖ ఏజెన్సీకి చెందిన ఇద్దరు కీలక నేతలు హతమవ్వడం, ఓ మహిళా ఎమ్మెల్యేకు హెచ్చరికలు జారీ చేయడం, అజ్ఞాతంలో ఉండడం నేపద్యంలో పసుపులేటి జనసేన వైపు మొగ్గు చూపేందుకు దారితీసింది. అధికార, ప్రతిపక్ష పార్టీల అధినేతలు ఇప్పటికే ఆపరేషన్ ఆకర్ష్ ప్రారంభించి పార్టీలోకి వచ్చిన నేతలను సాదరంగా ఆహ్వానిస్తున్నారు. జనసేన కూడా కోస్తాఆంధ్రలో ఆపరేషన్ ఆకర్ష్ షురూ చేసింది. తాజాగా మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు.. జనసేన అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో పార్టీలో చేరారు. జనసేన కండువా కప్పి పవన్ కల్యాణ్ సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్‌కు ఇటీవల రాజీనామా చేసిన ఆయన జనసేనలో చేరడం వెనుక సీనియర్ నేత నాదెండ్ల మనోహర్ కీలక పాత్ర పోషించారని తెలుస్తోంది. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ టీడీపీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే 2014లో టీడీపీకి మద్దతిచ్చానని మరోసారి ఆయన చెప్పుకొచ్చారు. విశాఖ పోర్టు అడ్డాగా మైనింగ్ జరుగుతున్నా.. ప్రభుత్వం మౌనం పాటించడం బాధాకరమన్నారు. మైనింగ్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ చేసిన తప్పు టీడీపీ కొనసాగించడం దారుణమన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు తప్పులన్నీ తెలసి కూడా సైలెంట్‌గా ఉన్నారంటే అర్థమేంటి..? ఎందుకలా ఉన్నారో అర్థం కావట్లేదని పవన్ పేర్కొన్నారు.

## ట్రిపుల్ తలాక్ బాధితులకు బీజేపీ బాసట...



**పాట్నా :** ముస్లిం సామాజిక వర్గానికి చెందిన మహిళలను బీజేపీ ఆకట్టుకునే ప్రయత్నాలు ప్రారంభించింది. ట్రిపుల్ తలాక్ అంశాన్ని మళ్లీ తెరపైకి తీసుకొచ్చింది ఉత్తరప్రదేశ్‌లోని యోగీ సర్కార్. ట్రిపుల్ తలాక్‌పై ముస్లిం మహిళల్లోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో అసలు దీనివల్ల కలిగే నష్టాలను వివరించే ప్రయత్నం చేస్తోంది ఇందుకోసం తీన్ తలాక్ ప్రముఖ్స్ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా 100 మంది మహిళలను నియమించనుంది.

ట్రిపుల్ తలాక్ బారిన పడి ఒంటరి జీవితం గడుపుతున్న మహిళలకు బాసటగా నిలిచేందుకు తీన్ తలాక్ ప్రముఖ్స్ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా 100 మంది మహిళలను నియమిస్తోంది. వారంతా ట్రిపుల్ తలాక్ బారిన పడ్డ ముస్లిం మహిళలను వారి పిల్లలను గుర్తించి వారిని పునరావాస కేంద్రాలకు తరలిస్తారు. అంతేకాదు ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతమంది మహిళలు ట్రిపుల్ తలాక్ బారిన పడ్డారో డిసెంబరులో సర్వే చేపడుతున్నారు.

2019 సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఈ అడుగు కచ్చితంగా బీజేపీకి వర్కౌట్ అవుతుందని కమలనాథులు భావిస్తున్నారు. 2014 ఎన్నికల్లో ముస్లిం సామాజిక వర్గానికి చెందిన పురుషుల కంటే అదే సామాజిక వర్గానికి చెందిన మహిళలే ఎక్కువగా బీజేపీకి ఓటువేశారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఉత్తరప్రదేశ్ భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా కార్యదర్శి నజియా ఆలం ఈ తీన్ తలాక్ ప్రముఖ్స్‌కు నేత ృత్వం వహిస్తారు. షరియత్ చట్టాలపై అవగాహన కలిగి ఉండి బాధితుల్లో సామాజిక మార్పు తీసుకురాగలిగే సత్తా ఉన్న వారినే ప్రముఖ్స్‌గా నియమించడం జరుగుతుందని నజియా ఆలం తెలిపారు.

ట్రిపుల్ తలాక్ బాధిత మహిళలు ఎంతమంది ఉన్నారనేదానిపై సర్వే తీన్ తలాక్ ప్రముఖ్స్ నియమించడం బీజేపీ తీసుకున్న మంచి నిర్ణయం అని చెప్పారు రాజకీయ విశ్లేషకులు. విడాకులు తీసుకుని పిల్లలను పోషించుకుంటున్న బాధిత మహిళలకు అండగా నిలవాలని చెప్పారు. ఇదిలా ఉంటే ప్రముఖ్స్ నియామకాలు డిసెంబర్ నెలలో జరిగే సర్వే తర్వాత ఉంటుందని నజియా ఆలం వెల్లడించారు. డిసెంబర్ నెలాఖరు కల్లా ప్రతి జిల్లాలో ఉన్న ట్రిపుల్ తలాక్ బాధిత మహిళలను గుర్తించి వారికి అందించాల్సిన సహాయ సహకారాలన్నీ చేస్తామని ఆలం చెప్పారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం కిందకు ట్రిపుల్ తలాక్ బాధిత మహిళలను చేర్చే విషయమై కూడా ఆలోచిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ పథకం ద్వారా యువతకు పలు పరిశ్రమల్లో నైపుణ్యతపై శిక్షణ ఇచ్చి వారి కాళ్లపై సొంతంగా నిలబడేలా చేసి మంచి జీవనోపాధిని కల్పించడం జరుగుతుంది.

## 11న వన్ టౌన్‌లో మైనార్టీ సదస్సు

వైఎస్సార్ సీపీ రాష్ట్ర మైనార్టీ అధ్యయన, ప్రచార కమిటీ సభ్యుడు బేగ్




**రాజధాని వార్తలు, విజయవాడ :** స్వర్గీయ మౌలానా అబుల్‌కలాం ఆజాద్130వ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 11వ తేదీ ఆదివారం సాయంత్రం పంజా సెంటర్‌లో మైనార్టీ సదస్సు నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ రాష్ట్ర మైనార్టీ అధ్యయన, ప్రచార కమిటీ సభ్యులు ఎంఎస్ బేగ్ ఒక ప్రకటనలో తెలిపారు. మౌలానా ఆజాద్ స్ఫూర్తితో దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి ముస్లిం మైనార్టీల సంక్షేమానికి అనితర సాధ్యమైన పథకాలు రూపొందించి అమలుపరిచారని తెలిపారు. ఆయన తనయుడు వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి మన రత్నాల సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి మైనార్టీ సంక్షేమానికి పథక రచన చేశారన్నారు. ఆయన ప్రకటించిన పథకాలను ముస్లిం వర్గాలలో విస్తృతంగా ప్రచారం చేయ్యాలనే లక్ష్యంతో ముస్లిం పెద్దల సహకారంతో ఈ మైనార్టీ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. దీని నిమిత్తం పార్టీ జిల్లా వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ మోహబూబ్ కన్వీనర్‌గా, పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అధ్యయన కమిటీ సభ్యులు షేక్ ఆసిఫ్, విజయవాడ పార్లమెంటరీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు గౌస్‌మొహిద్దీన్ కోకన్వీ నర్లుగా, కోఆర్డినేటర్‌గా ఎస్ఏ షకూర్‌లతో పాటు 21 మందితో కోర్ కమిటీని ఏర్పాటు చెయ్యనున్నట్లు ఆయన తెలిపారు.

### ప్రచారానికే ఆర్భాటం
## అంబేద్కర్ స్మృతివనం ?



**రాజధాని వార్తలు, అమరావతి :** రాజధాని ప్రాంతంలో అంబేద్కర్ స్మృతివనం ప్రాజెక్టుకు 100 కోట్లు కేటాయించారు. అట్టహాసంగా శాఖమూరు గ్రామ పరిధిలో శిలాఫలకం వేశారు. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టు మొదలు పెట్టలేదు. రాజధాని ప్రాంతంలో రోడ్ల, అధికార, శాసన సభ్యుల భవన ప్రాజెక్టుల్లో పురోగతి ఉన్నప్పటికీ తమ ఆరాధ్యదైవం అంబేద్కర్ స్మృతివనం ప్రాజెక్టు ఆదరణకు నోచుకోలేదని స్థానిక వెనుకబడిన తరగతుల నాయకులు, ప్రజలు వాపోతున్నారు. పేరుకు చెప్పని అధికారి ఒకరు ఏపీఐఐసీలో 100 కోట్లు రెడీగా ఉన్నా ప్రభుత్వం టెండరు పిలిచి గుత్తేదారును ఎంపిక చేయట్లేదని శాఖమూరు గ్రామ ప్రజలు చెప్తున్నారు. ఈ ప్రాజెక్టుకు కేటాయించిన రూ.100 కోట్లు వేరే ప్రాజెక్టుకు దారి మళ్ళించారు అనే సందేహం కూడా స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఉన్న దళిత నాయకులు కూడా ఈ విషయమై శ్రద్ధగా ఉన్నారు. స్థానిక ఎమ్మెల్యే చొరవతీసుకుని తొందరగా ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ ప్రాజెక్టును మొదలు పెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## రాజధాని క్లాసిఫైడ్స్

### నివాస ప్లాట్లు

**రాయపూడి**
రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

### ఇతరములు

ఓంశ్రీ సాయిరాం రిజిస్ట్రేషన్ కన్సల్‌టెన్సీ & సర్వీసెస్ అన్ని రకముల దస్తావేజులు, అగ్రిమెంట్లు వ్రాయబడును. స్టాంపులు అమ్మ బడును. అన్ని రకముల మోటారు వాహనములకు ఇన్సూరెన్స్ కట్టించు కొనబడును.
**పాపన చక్రవర్తి డాక్యుమెంట్ రైటర్**
ఫోన్ 9502424704, 08645 244992
సబ్ – రిజిస్ట్రార్ ఆఫీస్ ఎదురు, తుళ్లూరు

**వెలగపూడి**
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

**మందడం**
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

**వెంకటపాలెం**
సాయిలాస్య రియల్‌ఎస్టేట్ & ఫైనాన్స్ కన్సెల్టెన్సీ, గాదె నాగేశ్వరరావు
ఫోన్ : 95151 53939

### షాప్స్

**తుళ్ళూరు**
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

**తుళ్ళూరు**
విజయలక్ష్మి జనరల్ స్టోర్స్
మీకు కావలసిన నాణ్యమైన నిత్యావసర వస్తువులు
ఫోన్ : 94414 11432

### హస్పటల్స్

**విజయవాడ**
ఆంధ్ర హస్పటల్,
డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

**విజయవాడ**
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

**విజయవాడ**
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి
డా॥ రెహమాన్
ఫోన్ : 0866-2475087

**విశాఖపట్నం**
చింతలూరు ఆయుర్వేద
డా॥ విశ్వనాథ్
ఫోన్ :90329 90138

### విద్యా సంస్థలు

**ఐనవోలు**
విఐటీ–ఏపీ యూనివర్శిసిటీ
ఫోన్ :0863 2370444

**నీరుకొండ**
ఎస్ఆర్ఎమ్ యూనివర్శిసిటీ
ఫోన్ :0863 2343000

### వాణిజ్య ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

**ఐనవోలు**
రాజధాని ప్రాంతంలోని ఐనవోలు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

– మేనేజర్

ప్రకటనలకు సంప్రదించండి 7680994755





**నో పార్కింగ్ జోన్ నందు వాహనాలు పార్కింగ్ చేసినా ట్రాఫిక్ సిబ్బంది దీన్ని చూడకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది పార్కింగ్ చేసిన వాహనాల పక్కనే ట్రాన్సఫార్మర్ ఉంది. అయినా పట్టించుకునే నాథుడే లేడు. చూద్దాం ఎప్పటిలాగే ప్రమాదం జరిగాక చర్యలు తీసుకుంటారా లేక జరగక ముందే చర్యలు తీసుకుంటారా అనేది కాలమే నిర్ణయిస్తుంది.**

**– లక్ష్మీపురం మెయిన్ రోడ్, కిరణ్ కుమార్, గుంటూరు**

## గుంటూరులో కొత్త సిటీ బస్సులు రెఢీ





**రోడ్ల స్థితి గతులు బాగోకపోయిన మొదట విడతగా పది బస్సులు రెండో విడతగా పది బస్సులు గుంటూరు నగరంలో చక్కర్లు కొట్టడానికి సిద్ధంగా ఉన్నాయి. ఏది ఏమైనా రోడ్ల పరిస్థితి అంతంత మాత్రమే అయిన ట్రాఫిక్ పరిస్థితులు మరింత పెరగబోతుంది. మంచి పరిణామం ఏంటంటే తక్కువ ఖర్చుతో ప్రయాణికులు ప్రయాణించొచ్చు. గుంటూరు పట్టణానికి ఎపుడో రావాల్సిన బస్సులు ఇప్పుడయన వచ్చినందుకు జనాలు సంతోషంగా ఉన్నారు.**

**– కిరణ్ కుమార్, గుంటూరు**

# ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల సమరం

**దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల పోరు మొదలైంది.రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, మిజోరం, తెలంగాణా రాష్ట్రాల్లో ఎన్నికల సమరం కీలక దశకు చేరుకుంది.మధ్యప్రదేశ్ చత్తీస్‌ఘడ్‌ల్లో దశాబ్దన్నర కాలంగా బీజేపీ అధికారంలో ఉంది. ఈ రాష్ట్రాల ముఖ్యమంత్రులు తీవ్రమైన అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. చత్తీస్‌ఘడ్‌కు చెందిన రమణ్‌సింగ్ రేషన్‌కు చెందిన అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటుండగా,మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ వ్యాపం కుంభకోణంలో మునిగిపోయారు. ఈ కేసులో నిందితులు, సాక్షులు అనుమానాస్పదంగా మృతి చెందడం దేశవ్యాప్తంగా అలజడులు సృష్టిస్తోంది.రాజస్థాన్‌లో బీజేపీ, కాంగ్రెస్‌లు ఒకదాని తర్వాత ఒకటి అధికారాన్ని పంచుకుంటున్నాయి. మిజోరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. తెలంగాణలో దాదాపు 9 నెలల ముందే సీఎం చంద్రశేఖర్ ఎన్నికల బరిలో నిలబడ్డారు.లోక్‌సభ, అసెంబ్లీలకు ఒకేసారి జరిగే ఎన్నికలను తప్పించుకుంటానికే ఈ జూదం అని వేరే చెప్పనక్కర్లేదు. పాలకపార్టీని ఓడించేందుకు కాంగ్రెస్, సీపీఐ, టీజేఎస్‌లు కూటమిగా ఏర్పడ్డాయి.**

## మార్పుకోరుకుంటున్నారు : కాంగ్రెస్




రాజస్థాన్‌లో వసుంధరారాజే ముఖ్యమంత్రిత్వంలో ఆరాష్ట్రంలో శాంతిభద్రతలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీంతో రాష్ట్ర ప్రజలు మార్పును కోరుకుంటున్నారు. దీన్ని ఎలాగైనా ఉపయోగించుకోవాలని కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. సర్వేలు కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండటంతో సీఎం పదవికి డిమాండు పెరిగింది. దీంతో కాంగ్రెస్ కురువృద్ధుడు రాజస్థాన్‌లో బలమైన సామాజిక వర్గానికి చెందిన అశోక్ గేహ్లాట్ , యువతరం ప్రతినిధిగా ఎదిగిన సచిన్ పైలెట్ మధ్య అంర్గత పోరు మొదలైంది. ఇప్పటివరకు కాంగ్రెస్ సీఎం అభ్యర్థిని ప్రకటించలేదు. అయితే కాంగ్రెస్ జాతీయధ్యక్షుడు రాహుల్ మాత్రం పైలెట్ వైపే మొగ్గు చూపుతున్నారు. ఇందులో భాగంగానే గెహ్లాట్‌కు జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చినందున రాజస్థాన్ వ్యవహారాల్లో తలదూర్చవద్దని రాహుల్ చెప్పకనే చెప్పారు. విభేదాలను పక్కనపెట్టి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని రాహుల్ ఇద్దరికీ ఆదేశించారు. గెహ్లాట్‌కు పల్లెల్లో పట్టుండగా, పట్టణ యువతలో పైలెట్‌కు మంచి క్రేజ్ ఉంది.

2009లో 26 ఏళ్ల వయస్సులో ఆజ్మీర్ నుంచి పోటీ చేసిన ఆయన బీజేపీ అభ్యర్థిపై 18వేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించారు. యూపీఏ 2 హయాంలో కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిగా పనిచేశారు. 2014లో మోడీ ప్రభంజనంలో ఆయన ఓటమి చవిచూడాల్సి వచ్చింది.

2018 శాసనసభ ఎన్నికల్లో బీజేపీ కంటే కాంగ్రెస్‌కు కనీసం 80సీట్లు ఎక్కువ వస్తాయని సర్వేలు చెబుతున్నాయి. ప్రత్యర్థి రాజే కంటే పైలెట్ ప్రజాకర్షక నేతగా ఎదిగారు. 2014లో ఆయన పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పార్టీశ్రేణుల్లో ఉత్సాహం నింపేందుకు చురుగ్గా కృషి చేశారు. కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఫిబ్రవరిలో అల్వార్, అమర్ లోక్‌సభ స్థానాలకు, మండల్‌గఢ్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ నాయకులకు మట్టి కరిపించారు. పైలెట్ వ్యూహాలు ఫలించడంతో రాహుల్‌కు ఆయనపై గురి కుదిరింది.

**సచిన్ పైలెట్**


కాంగ్రెస్ దివంగత నాయకుడు రాజేష్ పైలెట్, రమాదంపతుల కుమారుడు సచిన్ 1971 సెప్టెంబరు1న యూపీలోని సహరాపూర్‌లో జన్మించారు. ఢిల్లీలోని ఎయిర్‌ఫోర్స్ బాలభారతి పాఠశాలలో చదివారు..అమెరికాలోని పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం నుంచి ఎంబీఏ చేశారు. రాజకీయాల్లోకి రాకముందు ఢిల్లీలోని బీబీసీ రిపోర్టర్‌గా పనిచేశారు. అమెరికాలో చదువుకునే సమయంలో నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత, జమ్మూకాశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా కుమార్తె సారా అబ్దుల్లా సచిన్‌కు పరిచయమయ్యారు. అది ప్రేమాయణానికి దారి తీసింది. వారి పెళ్లికి అబ్దుల్లా అంగీకరించలేదు. 2004లో జనవరి 15న,వారిద్దరూ వివాహం చేసుకున్నారు. తర్వాత అబ్దుల్లా వారి పెళ్లిని అంగీకరించారు.

**గెహ్లాట్**

మహాత్మాగాంధీ స్ఫూర్తితో , తూర్పు బెంగాలీ శరణార్థులకు సపర్యలు చేస్తూ, 20 ఏళ్ల వయస్సులో ఇందిరాగాంధీని ఆకర్షించారు. కాంగ్రెస్ విద్యార్థి విభాగం నేతగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, ప్రస్తుతం పార్టీకి పెద్దదిక్కుగా మారారు. పార్టీవేదికపై గెహ్లాట్‌కు అధికప్రాధాన్యత ఇస్తున్న రాహుల్ గుజరాత్‌కు ఇన్‌చార్జిని చేశారు. తర్వాత కర్ణాటక బాధ్యతలు అప్పగించారు. అయితే క్రియాశీలక బాధ్యతల నుంచి తప్పిస్తున్నారని తెలుసుకోలేనంత అమయాకుడు కాదు గెహ్లాట్ . పైలెట్ –గెహ్లాట్‌కు మధ్య సఖ్యత సాధించేందుకు గతమేలోనే రాహుల్ వారితో విడివిడిగా భేటీలు నిర్వహించారు.

**రాజస్థాన్‌లోని మొత్తం 200 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు డిసెంబరు 7న ఒకే దశలో ఎన్నికలు జరగనున్నాయి. 101 స్థానాల్లో విజయం సాధించిన వారు అధికారాన్ని చేపడతారు. లలిత్‌మోడీ వంటి అనేకమంది స్కామ్‌లకు సహకరించారన్న కారణంగా రాష్ట్రంలో దిగజారుతున్న శాంతిభద్రతలతో ఈ వసుంధరారాజే విజయం సాధించడం కల్లని రాజకీయ విశ్లేషకుల అంచనా..**

## చౌహాన్‌కు చెక్ ?




మధ్యప్రదేశ్ అసెంబ్లీలోని 230 సీట్లకు నవంబరు 28న ఎన్నికలు జరగనున్నాయి. బీజేపీ ముఖ్యమంత్రి చౌహాన్ నాలుగోసారి విజయం సాధించాలని ఉవ్విళ్లు ఊరుతున్నప్పటికీ, పరిస్థితులు ఏమాత్రం ఆశాజనకంగా లేవు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ బాగా పుంజుకుంది. 1.30 కోట్ల మంది కొత్త ఓటర్లు తమ శక్తిని చూపబోతున్నారు. వాస్తవానికి బీజేపీ ఎదురీదుతోంది. గిరిజనులు, దళితులు, మైనార్టీలు, రైతుల, వ్యాపారులు, చివరికి అగ్రవర్ణాలు కూడా అధికారపార్టీకి వ్యతిరేకంగా ఉన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ వాణిజ్యనగరం ఇండోర్‌లో పర్యటించి బహిరంగసభలో ప్రసంగించారు. రోడ్‌షోలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ప్రజాస్పందన చాలా బాగావుంది. వ్యాపారులు, వాణిజ్యవర్గాలు, సాధారణ ప్రజలతోపాటు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇండోర్ పరిసర ప్రాంతాల్లోని గిరిజన జిల్లాలలోను రాహుల్‌గాంధీ పర్యటించినపుడు విశేష ఆదరణ కనబరిచారు.ఖర్గాన్ అనేచోట ప్రజలనుద్దేశించి రాహుల్ ప్రసంగిస్తూ నరేంద్రమోడీ చౌకీదార్ అని అనగానే ప్రజలు ఒక్క పెట్టున చోర్‌హై (దొంగ) అని గట్టిగా స్పందించారు. దీంతో ప్రధాని మోడీపై ప్రజల్లో వ్యతిరేకత చాలా ఎక్కువుగా ఉన్నదని తెలుస్తోంది. బీజేపీ నుండి ముగ్గురు రాష్ట్రస్థాయి నాయకులు రాజీనామాచేసి కాంగ్రెస్‌లో చేరారు. రాజీనామా చేసినవారిలో ఎంఎల్‌ఎ సంజయ్‌శర్మ, ఆయనతోపాటు ఓబీసీ నాయకుడు డా.గులాబ్ సింగ కిరర్, దళితనేత కమ్లాపథ్ ఆర్య ఉన్నారు. వీరు ముగ్గురు రాహుల్ సమక్షంలోనే కాంగ్రెస్‌లో చేరారు. పీసీసీ అధ్యక్షుడు కమల్‌నాథ్, ప్రచారకమిటీ ఛైర్మన్ జ్యోతి రాధిత్య సింధియా, మాజీ కేంద్రమంత్రి సురేష్‌పచూరి కూడా ఈ కార్యక్రమంలో ఉన్నారు. ముఖ్యమంత్రి బావమరిది సంజయ్ సింగ్ కూడా కాంగ్రెస్‌లో చేరడం బీజేపీకి పెద్దదెబ్బే..

బ్రాహ్మణ ఎంఎల్‌ఎతో పాటు ప్రముఖ ఒబిసి నాయకుడు అలాగే దళితనేత ఒకేరోజు బీజేపీనుండి వెళ్లిపోవడం అని వర్గాల ప్రజలు మార్పుకోరుతున్నారని అర్థమవుతోంది. ఇదే సమయంలో పెద్ద సంఖ్యలో సాధువులు, సంతులు శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు వ్యతిరేకంగా ప్రచారాన్ని తీవ్రతరం చేశారు. ఈ మారిన పరిస్థితులన్నీ కాంగ్రెస్‌కు సానుకూలంగా ఉన్నాయి.

**వాస్తవానికి బీజేపీ ఎదురీదుతోంది. గిరిజనులు, దళితులు, మైనార్టీలు, రైతుల, వ్యాపారులు, చివరికి అగ్రవర్ణాల వారు కూడా అధికారపార్టీకి వ్యతిరేకంగా ఉన్నారు.** ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు సీఎం ఆశీర్వాద యాత్ర చేపట్టినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. యువత కోసం నవమద్ధాత టౌన్ హాల్‌పేరిట కార్యక్రమం ఏర్పాటు చేసినా ప్రయోజనం పొందలేకపోయారు. ప్రతిఏటా 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, చెప్పినప్పటికీ యువత నుంచి స్పందన రాలేదు. వాస్తవానికి 15 ఏళ్లలో చౌహాన్ ప్రభుత్వం 2,46,612 ఉద్యోగాలను మాత్రమే కల్పించగలిగింది. వీటిలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు 19,226 మాత్రమే.రాష్ట్రంలో కోటి మంది కార్యకర్తలు ఉన్నారని, సెప్టెంబరు 25న కార్యకర్త మహాకుంభ్ పేరుతో సదస్సు ఏర్పాటు చేయగా కేవలం 3 శాతం మంది మాత్రమే హాజర్యారు. మధ్యప్రదేశ్‌లో 21 శాతంగా ఉన్న గిరిజనులు సర్కారుపై గుర్రుగా ఉన్నారు. రాష్ట్రంలోని 230 స్థానాల్లో 47గిరిజన నియోజక వర్గాలు ఉన్నాయి. 2013లో వీటిలో 31స్థానాలను బీజేపీ దక్కించుకుంది. నూతనంగా ప్రారంభమైన జై ఆదివాసీ యువశక్తి గిరిజన ఫ్రంట్ బీజేపీకి దెబ్బకొడుతోంది. దళితుల అత్యాచార నియంత్రానికి సుప్రీంకోర్టు తీర్పు వెలువరించడంతో దానిని నిరసిస్తూ ఏప్రిల్ 2న చేపట్టిన భారత్‌బంద్‌లో పోలీసులు జరిపినకాల్పుల్లో 8 మంది మృతి చెందారు. ఈ ఆందోళనలను అగ్రవర్ణాలు అడ్డుకోవడంతో హింసాత్మక ఘటనలు జరిగాయి. వందలకొద్దీ దళిత యువకులపై కేసులు పెట్టి జైళ్లలో కుక్కారు. సీఎం శివరాజ్‌సింగ్‌పై రైతులు ఆగ్రహంతో ఉన్నారు. 'భవంతర్ భుగ్త్ 'పథకాన్ని అమలు చేస్తున్నా రైతులకు గిట్టుబాటు రేట్లు రావడంలేదు. అదే సమయంలో స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని రోడ్డెక్కిన రైతులపై పోలీసులు కాల్పులు జరపడంతో సర్కారుపై తీవ్ర వ్యతిరేకత పెరిగింది.నోట్లరద్దు,జీఎస్టీ అమలుతో వ్యాపారుల్లో కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

## టీఆర్ఎస్‌కు అనుకూలంగా సర్వేలు






రాష్ట్రంలోని 119 అసెంబ్లీ సీట్లకు ఒకే దశల్లో ఎన్నికలు నిర్వహిస్తారు. డిసెంబరు 7న ఎన్నికలు నిర్వహించి 11న ఫలితాలను వెల్లడిస్తారు. తెలంగాణ ఎన్నికల అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్ నేతృత్వంలోని మిత్రకూటమి అభ్యర్థుల ఎంపికపై తర్జన భర్జనలు పడుతుండగా, టీఆర్ఎస్ మాత్రం ప్రచారంలో ముందుకు దూసుకుపోతోంది. కాంగ్రెస్, తెలుగుదేశం, తెలంగాణ జన సమితి, సీపీఐ కూటమిగా పోటీచేయనుండగా, టీఆర్ఎస్, ఎంఐఎం మిత్రపార్టీలుగా సహకరించుకుంటున్నాయి.

తెలంగాణాలో ఓటువేసేలా ప్రచారం చేసేందుకు రాష్ట్రస్థాయి బ్రాండ్ అంబాసిడర్లుగా టెన్నిస్ క్రీడాకారిణి సానియామీర్జా, బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, మాజీ క్రికెట్ వీవీఎస్ లక్ష్మణ్, ప్రముఖ ప్రజాకవి, గాయకుడు గోరటి వెంకన్నను నియమించారు.మహబూబ్‌నగర్ జిల్లాకు సినీనటుడు విజయ్ దేవరకొండ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తారు.దివ్యాంగ ఓటర్ల కోసం ప్రత్యేకంగా ఆరుగురు బ్రాండ్ అంబాసిడర్లను నియమించామని రాష్ట్ర సీఈవో రజత్ కుమార్ తెలిపారు.రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన దివ్యాంగులు సుమారు 7 లక్షల మంది ఉన్నారని, వీరిలో 4,12,098 మంది ఓటర్లుగా నమోదయ్యారని, మిగిలినవారిని కూడా ఓటర్ల జాబితాలో చేర్చేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారని చెప్పారు. వీరంతా వీల్‌చైర్లలో పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లేలా ర్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంధులు ఓటు వేయాల్సిన గుర్తును, అభ్యర్థిని గుర్తుపట్టేందుకు వీలుగా ఈవీఎంలపై బ్రెయిలీ లిపిని ఏర్పాట్లు చేస్తున్నామని ఈసీవో రజత్‌కుమార్ తెలిపారు.

**ఎప్పటిలాగే ఎన్నికలకు అభ్యర్థులు మంచితనానికి మారుపేరుగా మారిపోయారు. అందుకు ఉదాహరణే..ఈ (వి)చిత్రాలు**



**మహబూబ్ నగర్ తాజా మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ ప్రచారం ముమ్మరం చేశారు. టీఆర్ఎస్ తరపున రెండోసారి ఎన్నికల బరిలో దిగుతోన్న ఆయన ఒక ఓటరు ఇంట్లో కుట్టుమిషన్‌పై తన ప్రతిభ చూపెట్టారు**



స్పీకర్ మధుసూదనచారి తన నియోజకవర్గం భూపాల పల్లిలో చేపట్టిన ప్రచారంలో భాగంగా సెలూన్‌కు వెళ్లిన ఆయన అక్కడున్న వ్యక్తికి గడ్డం గీసిన ఫోటో..



టీఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ అభ్యర్థి, తాజా మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ కూడా ఓ సెలూన్‌కు వచ్చి ఇలా కత్తెర పట్టారు



అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓ అభ్యర్థి బట్టలు కూడా ఇస్త్రీ చేస్తున్నారు.



ఆర్మూర్ నుంచి టీఆర్ఎస్ పార్టీ తరపున జీవన్ రెడ్డి రెండోసారి బరిలో దిగుతున్నారు. ప్రచారంలో భాగంగా ఓ ఊరిలో పాడే మోస్తూ...

## రమణ్‌సింగ్‌కు బై ?




రాష్ట్రంలోని 90 అసెంబ్లీ స్థానాలకు రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొదటిదశ పోలింగ్ నవంబరు 12న ( సోమవారం) జరగనుండగా, 20న మరో 72 అసెంబ్లీ సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి. బస్తర్ ప్రాంతంలోని 18 నియోజక వర్గాలకు మొదటిదశలోనే ఎన్నికలు జరుగుతాయి.15 ఏళ్లుగా అధికారంలో కొనసాగుతున్న భారతీయ జనతాపార్టీ(బీజేపీ)మరోసారి తిరిగి అధికారం చేజిక్కించుకోవడానికి సర్వశక్తులు ఒడ్డుతోంది. మరోవైపు ముఖ్యమంత్రి రమణ్‌సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని మట్టికరిపించి సీఎం పీఠంపై ఎక్కాలని కాంగ్రెస్ తహతహలాడుతోంది. 15 ఏళ్ల రమణ్ సింగ్ పాలనలో పెరిగిన వ్యవసాయ సంక్షోభం, ప్రభుత్వ వ్యతిరేకత కలిసి వస్తుందని కాంగ్రెస్ ప్రముఖుడు ప్రతిపక్ష నేత టీఎస్ సింగ్‌దేవ్ చెబుతున్నారు.

రెండు దశల్లో జరగనున్న ఎన్నికల్లో దక్షిణరాష్ట్రంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతం బస్తర్‌లోని 18 నియోజక వర్గాల్లో మొదటి దశ ఎన్నికలు సోమవారం జరగనున్నాయి. వీటిలో 12 సీట్లు నక్సల్స్ ప్రాబల్యం అధికంగా గల బస్తర్ డివిజన్‌లో ఉన్నాయి. మరో ఆరు నియోజకవర్గాలు రాజ్‌నంద్‌గావ్ జిల్లాలో ఉన్నాయి. మొదటి దశలో మొత్తం 192 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మొదటి దశ ఎన్నికలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ప్రత్యర్థి పార్టీలు కాంగ్రెస్, బీజేపీ ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి నానాతంటాలు పడుతున్నాయి. పరస్పర విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నాయి. వ్యక్తిగత దూషణలకు దిగుతున్నాయి. బీజేపీ ప్రభుత్వం ఎన్నికల్లో ఆఖరి అస్త్రంగా రైతు, యువతకు ప్రోత్సాహకరంగా ఉండే సంకల్ప్ పతార్ పథకాన్ని అమలుకు ముసాయిదా శుక్రవారం పొందుపరిచింది. దీంతో 2025 నాటికి అభివృద్ధిని చెందిన రాష్ట్రంగా చత్తీస్‌ఘడ్ ఉంటుందని అధికారపక్షం ఊరిస్తోంది.

బస్తర్ డివిజన్ అతి సుందర ప్రదేశం. అదేసమయంలో దశాబ్దాల కాలంగా నక్సల్స్ హింసతో ఈ ప్రాంతం సతమతమవుతోంది. 2013 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారం చేజిక్కించుకుంది. అయితే బస్తర్ డివిజన్‌లో సత్తా చాటలేకపోయింది. ఈ ప్రాంతంలో కాంగ్రెస్‌దే పైచేయి. ఇక్కడ మొత్తం 12 సీట్లకుగాను కాంగ్రెస్ 8 సీట్లు గెలుచుకోగా బీజేపీకి నాలుగు సీట్లే దక్కాయి. బస్తర్ డివిజవలో టికెట్లన్నీ పాత ముఖాలకే రెండు పార్టీలు కట్టబెట్టాయి. రాజ్‌నంద్‌గావ్ జిల్లాలోనూ ఇదే పరిస్థితి. ఈ జిల్లాలో బీజేపీ కొత్త ముఖాలను రంగంలోకి దించాలని నిర్ణయించుకున్నది.

**రాజ్‌నందగావ్ ఎన్నిక ప్రతిష్టాత్మకం**

రాజ్‌నందగావ్ అసెంబ్లీ సీటు ఎన్నిక రసకందాయంలో పడింది. ఇక్కడ పోరు హోరాహోరీగా జరుగుతోంది. ఇక్కడ బీజేపీ అభ్యర్థిగా సీఎం రమణ్‌సింగ్ పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ తరపున మాజీ ప్రధాని వాజ్‌పేయి కోడలు కరుణా శుక్లా రంగంలో ఉన్నారు. ఆమె విజయం సాధిస్తే అదేఇంటిలో పండుగే పండుగని అభిమానులు అంటున్నారు. 30 ఏళ్లకు పైగా బీజేపీ నేతగా కొనసాగిన శుక్లా 2014లో కాంగ్రెస్ చేరారు. రాజ్‌నందగావ్‌లో రమణ్‌సింగ్ హాట్రిక్ విజయం సాధించి వరుసగా మూడుసార్లు సీఎం అయ్యారు. ఆయన మరోసారి విజయం సాధియం సాధించి సీఎం అవుతారా? లేదా శుక్లా గెలిచి చరిత్ర సృష్టిస్తారా? వేచిచూడాల్సిందే. నక్సలిజం అణచివేతకు కఠినచర్యలు తీసుకున్నామని బీజేపీ ప్రభుత్వం చెప్పుకుంటున్నది. అయితే, బస్తర్ ప్రాంత ప్రజలు మాత్రం దశాబ్దాలుగా నక్సల్స్ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య బీజేపీ విజయావకాశాలను దెబ్బతీస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. దంతెవాడ సీటుకు ఏడుగురు పోటీ చేస్తున్నారు. వారంతా ఒకే కుటుంబానికి చెందినవా.

**మావోయిస్టుల పంజా..**

రాష్ట్రంలో 62 మంది ఎమ్మెల్యేలు లొంగిపోవడం కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తమ ప్రభుత్వం సాధించిన అతిపెద్ద విజయంగా వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రమణ్‌సింగ్, డీజీపీని అభినందిస్తూ ఆయన ట్వీట్ చేశారు. లొంగిపోయిన 62 మంది నక్సలైట్లలో 55 మంది తమ ఆయుధాలను స్వాధీనం చేశారన్నారు. అయితే రెండోరోజే మావోయిస్టులు శక్తివంతమైన బాంబుతో విరుచుకుపడటంతో ఒక జవానుతోసహా బస్సు డ్రైవర్, కండక్టరు, క్లీనరు , మరో పౌరుడు మృతి చెందారు. 15రోజుల్లో మావోయిస్టులు జరిపిన మూడో దుశ్చర్య ఇది. పెద్దనోట్లరద్దు, భారీ సంఖ్యలో మావోయిస్టుల లొంగుబాటుతో కూడా వారి సమస్య పరిష్కారం కాలేదు.

## రాష్ట్రంలో బహుముఖ పోటీ




మిజోరంలో 40 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఈనెల 28న ఎన్నికలు నిర్వహిస్తారు.ఈ రాష్ట్రంలో కాంగ్రెస్, ప్రాంతీయపార్టీ మధ్య అసెంబ్లీ ఎన్నికల పోటీలు ఉండేవి. అయితే ప్రస్తుతం బీజేపీకూడా ఇందులో ప్రవేశించింది. దీంతో బహుముఖ పోటీ జరుగుతోంది. అసోం, త్రిపుర, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్‌లో పాగా వేసిన బీజేపీ, మేఘాలయ, నాగాలాండ్‌ల్లో సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంది. రాష్ట్రంలో బీజేపీకి జేవీ హ్లునా నాయకత్వం వహిస్తున్నారు. అయితే మిజోరంలో బీజేపీ కాలుమోపడం అంతతేలికకాదు.

అక్కడ 87 శాతం క్రైస్తవ జనాభా ఉంది. బీజేపీపై ప్రజలకు అనేక అనుమానాలున్నాయి. బీఫ్ నిషేధం తర్వాత మిజోరంలో బీజేపీకి గడ్డుకాలం దాపురించింది. అందువల్ల క్రైస్తవ, మైనార్టీల అనుకూల నినాదంతో ముందుకెళుతోంది. బీజేపీపై ప్రజల భయాన్ని కాంగ్రెస్ అస్త్రంగా మలుచుకొని, బీజేపీ అధికారంలోకి వస్తే క్రైస్తవులపై హిందూత్వను రద్దుతారని ప్రచారం చేస్తోంది. మిజోరంలో ఐదుసార్లు పోటీ చేసినా బీజేపీ కాలుమోపలేకపోయింది. రాష్ట్ర ముఖ్యమంత్రి లాల్‌తన్హవాలా నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించడం అంతతేలికకాదని రాజకీయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అదే సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ వ్యతిరేకత కూడా ఎక్కువగానే ఉంది. మౌలిక సదుపాయాల కల్పన, ఆల్కహాలుపై నిషేధం ఎత్తివేత కాంగ్రెస్‌కు వ్యతిరేకత పెరగడానికి దోహదపడ్డాయి. మిజోరంలో రోడ్లు భయంకరంగా ఉన్నాయి.రెండుసార్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ పరిస్థితి కొంచెంకూడా మెరుగవ్వలేదు. మద్యం తాగిచనిపోతున్నవారి సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. మద్యనిషేధాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే ఎత్తివేసింది. 1984 నుంచి కాంగ్రెస్ మిజోనేషనల్ ఫ్రంట్ మధ్య పోరుకొనసాగుతోంది. కాంగ్రెస్‌కు బీజేపీ కంటే ప్రాంతీయపార్టీల నుంచే నష్టం జరిగే పరిస్థితి ఉంది. రాష్ట్రంలో బహుముఖ పోటీ జరగనుండటంతో ఈసారి ఎవరు గెలిచినా , మెజారిటీ సాధించడం కష్టమే..స్వల్ప మెజారిటీతోనే అభ్యర్థులు బయటపడతారు.

**మారుతున్న గిరిజన మనోభావాలు**

స్వాతంత్ర్యం వచ్చినతర్వాత కాంగ్రెస్‌తో ప్రయాణించిన ఆదివాసీలు 2010 తర్వాత మార్పుకు లోనయ్యారు. ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంస్థ 'వనవాసి కల్యాణ్ పరిషత్' కార్యక్రమాలు చేపట్టడంతో వారి విద్య, ఆరోగ్య అవసరాలు తీరాయి. 2013లో జరిగిన మధ్యప్రదేశ్ ఎన్నికల్లో ఆదీవాసీలు ఏకపక్షంగా బీజేపీవైపు నిలిచారు.అయితే ఏడాది కాలంలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టానికి సవరణ, అటవీ హక్కుల చట్టం అమలులోలోపంతో వారంతా బీజేపీకి దూరం అవుతున్నారు. చత్తీస్‌ఘడ్‌లో గిరిజనులు 30.7శాతం, మధ్యప్రదేశ్‌లో 21.1,రాజస్థాన్‌లో 13.5 శాతం ఉన్నారు.

– ఖాన్

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 7680994755, Email : rajadhanivartalu1@gmail.com